ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102
# విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 115 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజీలు : 08, వెల రూ. 1/- మంగళవారం - 26 - మే - 2026

శ్రీవాణి, బ్రేక్ టికెట్ల అమ్మకాలపై

## ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు

### కాషాయం ముసుగులో రాజకీయ దాడులు

- పచ్చ పార్టీ సన్యాసుల దాడులకు భయపడను
- టీడీపీ కార్యకర్తలు పసుపు వస్త్రాలు విసర్జించి కాషాయం ధరించారు
- టీడీపీ ఎన్.టి.ఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ అట్లూరి నారాయణరావు సన్యాసులకు నాయకుడు
- పేరుకు కాషాయం.. వెనుక అంతా కసాయితనమే
- ఈ సన్యాసులు నా ఇంటి ముట్టడికి యత్నం




కాషాయం ముసుగులో కొందరు సన్యాసులను ఉసిగొల్పుతూ రాజకీయ దాడులకు పాల్పడుతున్నారని టీటీడీ మాజీ చైర్మన్, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. పచ్చ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న కొందరు సన్యాసులు మిగతా 2లో

## జెన్-జీ కలల సాకారం...
## సీఎం చంద్రబాబు సమక్షంలో మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు

### ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు చేర్చేందుకు మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు

- ★రాష్ట్రవ్యాప్తంగా 38 కొత్త ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన
- ★రూ.200 కోట్లతో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్, రూ.300 కోట్లతో సీఎం ఎంట్రప్రెన్యూర్ ప్రోగ్రామ్
- ★రాష్ట్రం నుంచి 100 యూనికార్న్ కంపెనీల ఏర్పాటు లక్ష్యమన్న సీఎం చంద్రబాబు
- ★సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్ విధానంతో పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్న ప్రభుత్వం




అమరావతిం రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ఉత్పత్తులను అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మెటా, అమెజాన్, జోహో వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ దిగ్గజ సంస్థలతో ఏపీ ఎంఎస్ఎంఈ మిగతా 2లో

### బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు నాయకులను తీర్చిదిద్దడమే ప్రశిక్షణ లక్ష్యం



- కార్యకర్తలే బీజేపీకి అసలైన బలం: కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- పునాదిపాడులో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్
- కంకిపాడు (కృష్ణా జిల్లా): పోలింగ్ బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి బీజేపీ కార్యకర్తను ఒక సమర్థవంతమైన నాయకుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ప్రశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గారు పేర్కొన్నారు.

కంకిపాడు (కృష్ణా జిల్లా): పోలింగ్ బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి బీజేపీ కార్యకర్తను ఒక సమర్థవంతమైన నాయకుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ప్రశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మిగతా 2లో

### ఓటర్ లిస్ట్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: బొత్స



- పార్టీ కమిటీలను సమర్థవంతంగా నియమించాలని, వైఎస్సార్‌సీపీని సంస్థాగతంగా బలమైన నిర్మాణం చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు.
- ప్రతి ఓటరు పేరు తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త పడాలి.
- పక్క రాష్ట్రాల్లో SIR వలన పార్టీలు ఓడిపోయాయి.

పార్టీ కమిటీలను సమర్థవంతంగా నియమించాలని, వైఎస్సార్‌సీపీని సంస్థాగతంగా బలమైన నిర్మాణం చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

ఒక బిడ్డ తన తల్లి కోసం వెతికినట్లే, ఓటర్లు చివరికి మళ్లీ డీఎంకే కోసం వెతుకుతారు'



### అందుకే విజయ్ గెలిచారు: స్టాలిన్

తమిళనాడులో రాజకీయం వేడెక్కింది. టీవీకే విజయ్ ప్రభుత్వంపై డీఎంకే అధినేత, మాజీ సీఎం స్టాలిన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

తమిళనాడులో రాజకీయం వేడెక్కింది. టీవీకే విజయ్ ప్రభుత్వంపై డీఎంకే అధినేత, మాజీ సీఎం స్టాలిన్ తీవ్ర స్థాయిలో విమర్శ లు గుప్పించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వం పూర్తి ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తిచేయలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

ఏఐ టూల్ తో లింక్ లో

## హస్త కళల సమాచారం

### 'లేపాక్షి'కి సాంకేతిక హంగులు

- హస్త కళారూపాల అమ్మకాల పెంపే లక్ష్యం
- తరంగా ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ రూపకల్పన
- రాష్ట్ర స్థాయి నుంచే లేపాక్షి షో రూమ్ ల పర్యవేక్షణ
- ఏ రోజుకారోజు స్టాక్, అమ్మకాల వివరాల నమోదు
- స్టాక్ పై ఎప్పటికప్పుడు అలెర్ట్
- ఇంటికే హస్త కళారూపాలు అందించేలా కళాక్షి వాట్సాప్ లింక్ రూపకల్పన



హస్త కళారూపాలు కేవలం వస్తువులే కాదు ఆయా ప్రాంతాల సాంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలు. వారసత్వ ప్రదాతలు హస్త కళాకారులు. మిగతా 2లో

### పాకిస్తాన్‌లో రైలే లక్ష్యంగా ఆత్మాహుతి దాడి.. 23 మంది మృతి!



- పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఆదివారం ఉదయం క్వెట్టా-చమన్ ఫాటక్ సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న రైలును లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు.

పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఆదివారం ఉదయం క్వెట్టా-చమన్ ఫాటక్ సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న రైలును లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. మిగతా 2లో

### ఒక మంచి ఒప్పందంపై ఇరాన్, అమెరికా సంతకాలు చేస్తాయి

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు.
- ఈసారి ఏకంగా ఇరాన్‌ను అమెరికా జెండా రంగులతో కప్పేశారు ట్రంప్.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. ఈసారి ఏకంగా ఇరాన్‌ను అమెరికా జెండా రంగులతో కప్పేశారు ట్రంప్. ఇరాన్ దేశ చిత్ర పటాన్ని అమెరికా జెండా రంగులతో ఎడిట్ చేసిన చిత్రాన్ని మిగతా 2లో

### రష్యా భీకరదాడులు.. నలుగురి మృతి, 50 మందికి గాయాలు

- ఉక్రెయిన్‌పై రష్యా పెద్ద ఎత్తున దాడులు చేసింది. కొన్ని వందల డ్రోన్లు, డజన్లకొద్దీ క్షిపణులను ప్రయోగించింది.



కీవ్: ఉక్రెయిన్‌పై రష్యా పెద్ద ఎత్తున దాడులు చేసింది. కొన్ని వందల డ్రోన్లు, డజన్లకొద్దీ క్షిపణులను ప్రయోగించింది. కీవ్ నగరంతో పాటు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మిగతా 2లో

### ఎబోలా'పై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం!



- కాంగో, ఉగాండా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వైద్య పరీక్షలు చేసేలా చర్యలు
- విశాఖ, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టి!
- అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు

ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ఎబోలా వైరస్ విస్తృతి, కేసులు, మరణాల నమోదు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మిగతా 2లో

## కాగితాలపై ప్రణాళికలు కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు కనిపించాలి

### గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ అసంతృప్తి

- ★గోదావరి పుష్కరాలపై రాజమండ్రిలో పవన్ సమీక్ష
- ★రూ. 8,600 కోట్ల పనులకు డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం
- ★వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించాలని ఆదేశం



అమరావతి: రాజమండ్రి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన 2027 గోదావరి పుష్కరాల సన్నద్ధత సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకకు ఇప్పటివరకు సరైన సన్నద్ధత కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2 లో

చంద్రబాబుకు వైఎస్ జగన్

## భయం పట్టుకుంది



- చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్ర స్థాయిలో పెరిగిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.
- అందుకే చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైఎస్సార్సీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌పై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. మిగతా 2లో

VIGNAN PATRIKA
APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)



## పాకిస్తాన్‌లో రైలే లక్ష్యంగా ఆత్మాహుతి దాడి.. 23 మంది మృతి!

ఈ పేలుడు ధాటికి 23 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఆర్మీ జవాన్లు, వారి కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ స్టేషన్ సమీపంలోని సిగ్నల్ దాటుతున్న సమయంలో.. పేలుడు పదార్థాలతో ఉన్న ఒక వాహనం వచ్చి రైలు బోగీని బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో మరణించిన వారిలో అత్యధికులు సైనికులే ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. పేలుడు తీవ్రతకు రైలు పాక్షికంగా దెబ్బతినడమే కాకుండా, పరిసరాల్లో ఉన్న 10కి పైగా వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఘటన జరిగిన వెంటనే పాకిస్తాన్ భద్రతా బలగాలు, అత్యవసర రెస్క్యూ టీమ్‌లు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.ఈ ఘోర ప్రమాదం కారణంగా క్వెట్టా ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. క్వెట్టా నుంచి పెషావర్ వెళ్లాల్సిన జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను అధికారులు స్టేట్మెంట్‌లోనే నిలిపివేశారు. కాగా, ప్రమాద స్థలంలో పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు, ప్రజలు ఎవరూ అక్కడ గుమిగూడవద్దని పాక్ హోం మంత్రి అత్యవసర ఆదేశాలు జారీ చేశారు.ఈ దారుణ ఉగ్రదాడికి తామే బాధ్యులమని నిషేధిత సంస్థ బలోచ్ లిబరేషన్ ఆర్మీ అధికారికంగా ప్రకటించింది. క్వెట్టా కంటోన్మెంట్ నుంచి పాక్ సైనిక సిబ్బందిని తరలిస్తున్న రైలునే తాము లక్ష్యంగా చేసుకున్నట్లు దీూా ప్రతినిధి జీయాండ్ బలోచ్ వెల్లడించారు.

## ఒక మంచి ఒప్పందంపై ఇరాన్, అమెరికా సంతకాలు చేస్తాయి

సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అంతటితో ఆగకుండా దానికి “మధ్యప్రాచ్యపు యునైటెడ్ స్టేట్స్?” అనే క్యాప్షన్ జతచేశారు. దీంతో, ట్రంప్ చర్య.. పెను దుమారానికి దారి తీసింది.అయితే.. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇరాన్‌పై సాధ్యమయ్యే సైనిక చర్యపై అమెరికా ప్రభుత్వంలో చర్చలు మళ్లీ మొదలైన తరుణంలో ఈ పోస్ట్ చేయడం గమనార్హం. ఇక, కొన్ని రోజుల క్రితం ఇరాన్ పడవలపై క్షిపణి దాడులు, అంతరిక్ష యుద్ధం, ఇరాన్‌పై ఎగురుతున్న అమెరికా జెండాను చిత్రీకరిస్తూ ఏఐ రూపొందించిన చిత్రాలను కూడా ట్రంప్ పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కాగా, యాక్సియోస్ నివేదికలో ఉటంకించిన అమెరికా అధికారుల ప్రకారం.. చివరి నిమిషంలో చేసే దౌత్య ప్రయత్నాలు పురోగతిని సాధించడంలో విఫలమైతే, ఇరాన్‌పై కొత్తగా సైనిక దాడులు ప్రారంభించడాన్ని ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నారు.ఇదిలా ఉండగా.. పశ్చిమాసియా యుద్ధం విషయంలో ఇరాన్‌తో ఒప్పందం కుదిరేందుకు 50-50 అవకాశాలున్నాయని ట్రంప్ ప్రకటించారు.

## రష్యా భీకరదాడులు.. నలుగురి మృతి, 50 మందికి గాయాలు

నలుగురు మృతిచెందగా, మరో 50 మందికిపైగా గాయపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున ఆ ప్రాంతమంతా పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇళ్లకు, పాఠశాలలకు నష్టం వాటిల్లినట్లు సమాచారం.బిలా సెర్క్వా నగరంపై జరిగిన దాడిలో ఒరెష్నిక్ హైపర్‌సోనిక్ క్షిపణి వాడినట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు. ఆ నగరం కీవ్ ప్రాంతంలో ఉంది. ఒరెష్నిక్ హైపర్‌సోనిక్ క్షిపణి శబ్ద వేగం కన్నా 10 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణిస్తుంది.ఉక్రెయిన్ శుక్రవారం స్టారోబిల్స్క్ పట్టణంలోని విద్యార్థుల వసతి గృహంపై దాడి చేసిందని ఆరోపించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించారు. చెప్పినట్లే ఆదివారం దాడులు చేశారు. రష్యా దాడులు చేయడానికి ముందే జెలెన్ స్కీ మాట్లాడుతూ.. తమ దేశంపై దాడి చేసే సూచనలు కనిపిస్తున్నాయని అన్నారు. రష్యా ఒరెష్నిక్ క్షిపణి వాడే అవకాశం ఉందని ఉక్రెయిన్ నిఘా సంస్థలకు సమాచారం వచ్చినట్టు కూడా ఆయన చెప్పారు. ఆ క్షిపణిని అడ్డుకోవడం అసాధ్యమని చెబుతున్నారు. ఉక్రెయిన్ జాతీయ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కీవ్ ప్రాంతంలో 50కు పైగా చోట్ల దాడి జరిగింది. ఇళ్లు, షాపింగ్ కేంద్రాలు, అత్యవసర సేవల భవనాలు, పోలీస్ భవనాలు దెబ్బతిన్నట్టు సమాచారం.నీటి సరఫరా కేంద్రంపై కూడా దాడి జరిగినట్టు జెలెన్‌స్కీ చెప్పారు. “రాజధానిపై భారీ బాలిస్టిక్ దాడి జరిగింది. ఇంకా దాడులు జరిగే అవకాశం ఉంది” అని కీవ్ సైనిక పరిపాలన అధిపతి టిమూర్ ట్కాచెంకో టెలిగ్రామ్‌లో గత అర్ధరాత్రి తర్వాత పోస్ట్ చేశారు.కీవ్ మేయర్ విటలి తెలిపిన వివరాల ప్రకారం నగరంలో ఇద్దరు చనిపోయారు. ఇద్దరు చిన్నారులు సహా 30 మంది ఆసుపత్రిలో చేరారు. మధ్య షెవ్చెంకో జిల్లాలో 9 అంతస్తుల భవనంపై దాడి జరిగింది. పై అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. ఒకరు చనిపోయారు.అదే జిల్లాలో పాఠశాల వద్ద ఉన్న ఎయిర్ రైడ్ షెల్టర్ సమీపంలో దాడి జరిగింది. శిథిలాలు పడటంతో ప్రవేశ ద్వారం మూసుకుపోయింది. పలువురు లోపల చిక్కుకున్నారు. ఎమర్జెన్సీ సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాలకు చేరుకుని మంటలు ఆర్పారు. శిథిలాలను తొలగించారు. గాయపడిన వారికి చికిత్స అందించారు.రాజధాని చుట్టూ ఉన్న కీవ్ ప్రాంతంలో మరో ఇద్దరు చనిపోయినట్టు ప్రాంతీయ అధిపతి మైకోలా కలాష్నిక్ తెలిపారు. కీవ్ బయట చెర్కాసీ, ఖార్కివ్, క్రోపీవ్నిట్స్కీ, ఒడెసా, పోల్టావా, సుమీ, జైటోమిర్ ప్రాంతాలపైనా దాడులు జరిగాయని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రీ సిబియా తెలిపారు.

## బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు నాయకులను తీర్చిదిద్దడమే ప్రశిక్షణ లక్ష్యం

సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గారు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామంలోని కనకమేడల గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన ‘పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్’ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య వక్తగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, స్పష్టమైన సిద్ధాంతం, జాతీయవాదం పునాదిగా ఏర్పడిన ఒక గొప్ప కుటుంబమని కొనియాడారు. జిల్లా ప్రశిక్షణ వర్గ్‌లో భాగంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ బీజేపీ ఘన చరిత్ర, పార్టీ నడుస్తున్న సిద్ధాంత పటిమ, అంత్యోదయ విలువల గురించి సవివరంగా వివరించారు.దేశాభివృద్ధే ఏకైక లక్ష్యంగా, పార్టీ ఆశయాలకు కట్టుబడి నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తే భారతీయ జనతా పార్టీకి నిజమైన బలమని ఆయన స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, సమాజ నిర్మాణంలోనూ కార్యకర్తలు పోషించాల్సిన బాధ్యతలపై ఆయన దిశానిర్దేశం చేశారు. అంతకుముందు బిజెపి ముఖ్య నాయకుల చరిత్ర, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్ ను ఆయన సందర్శించారు. ?ఈ ప్రశిక్షణ కార్యక్రమంలో పార్టీకి చెందిన జిల్లా ముఖ్య నాయకులు, నియోజకవర్గ బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్చార్జ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: బొత్స

ప్రతి ఓటరు పేరు తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త పడాలి. పక్క రాష్ట్రాల్లో SIR వలన పార్టీలు ఓడిపోయాయి. అందువలన ఓటర్ లిస్ట్‌లపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి” అని సూచించారు.“కొందామంటే ఎరువులు లేవు. అమ్ముదామంటే పంటలకు గిట్టుబాటు ధర లేదు. ప్రభుత్వం పేదల కోసం ఆలోచించడం లేదు. మాయ, మోసం, దగాతో మళ్లీ రాజకీయాలు చేస్తున్నారు. ఎక్కడైనా ఒక్క స్కూల్ కట్టారా? స్కూల్స్ ఓపెన్ అయితే పుస్తకాలు, యూనిఫామ్‌లు లేవు అంటున్నారు. ప్రభుత్వ సంస్థను మూసేసి ప్రైవేట్‌కి ఇచ్చేయాలనే తాపత్రయం తప్ప పాలన పై ధ్యాస లేదు.ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేకి వ్యవసాయ శాఖ మంత్రి పదవి ఇచ్చారు. ఏం ఉపయోగం. ఎరువులు బ్లాక్ మార్కెట్ లో అమ్ముకున్నారు. యూరియా ఇవ్వలేని దిక్కుమాలిన దుస్థితి లో ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో అన్ని శాఖలు పడుకున్నాయి. హోమ్ శాఖ మాత్రం తప్పుడు కేసులు పెట్టడానికి, ఇతరులను అవమానించడానికి పని చేస్తుంది” అని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు

## ఎబోలా’పై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం!

ముఖ్యశీగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ‘ఏబోలా’ వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీచేసిన హెచ్చరికలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు వస్తున్న ప్రత్యేక మార్గదర్శకాలు, సలహాలు, సూచనల ఆధారంగా ‘ఎబోలా’ వైరస్ వ్యాప్తి, కేసులను సమర్థంగా ఎదుర్కొనేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిద్దంగా ఉందని మంత్రి ప్రకటించారు. ఆఫ్రికాలోని కాశీగో, ఉగాండా దేశాల్లో ఎబోలా తీవ్రత రోజురోజుకీ పెరుగుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో సదరు దేశాల నుంచి రాష్ట్రంలోనికి వైజాగ్, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుల ద్వారా వచ్చే ప్రయాణికులు, పర్యాటకులను (ట్రావెల్ హిస్టరీ ఆధారంగా) వైరస్ నిర్ధారణ పరీక్షలు చేసే విషయంలో ఎయిర్ పోర్ట్ అథార్టీ, సదరు జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నేడొక ప్రకటనలో తెలిపారు. వైరస్ లక్షణాలు కలిగిన వారిని వెంటనే క్వారంటైన్ చేసి, పక్కనున్న వారికి కూడా వెంటనే వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు. విశాఖ ఓడరేవు అధికారులతో కూడా మాట్లాడి, ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. విమానాల ద్వారా కాకుండా రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారి విషయంలోనూ అవసరమైన చర్యలు ఉంటాయన్నారు.

## చంద్రబాబుకు వైఎస్ జగన్ భయం పట్టుకుంది

చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్ర స్థాయిలో పెరిగిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అందుకే చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైఎస్సార్సీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌పై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని భయం చంద్రబాబుకు పట్టుకుందన్నారు. వైఎస్ ఫ్యామిలీ ఇప్పటివరకూ ఎన్నడూ పులివెందులలో ఓడిపోలేదన్నారు. గతంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌ను ఓడించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసిన విషయం అంబటి రాంబాబు గుర్తుచేశారు. చంద్రబాబు నియంతలా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఇప్పటివరకూ మూడున్నర లక్షల కోట్లు అప్పు తెచ్చిన ?ప్రభుత్వం రాష్ట్రానికి ఏం చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం వైఎస్సార్సీపీని తిట్టడం తప్ప ఏమైనా పాలన చేస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పంటలకు కనీసం గిట్టుబాటు ధర అందించడం లేదు. మట్నక్కజొన్నకు ధరలు లేవని ప్రశ్నిస్తే గోడౌన్‌పై దాడులు జరుపుతున్నారు. యుద్ధం పేరు చెప్పి నిత్యావసర ధరలు పెంచితే కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం పడకుండా నిత్యావసరాల ధరలను తగ్గించే యత్నం చేసిందా చంద్రబాబు, లోకేష్ రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారన్నారని మాజీ మంత్రి మండిపడ్డారు.

## జెన్-జీ కలల సాకారం... సీఎం చంద్రబాబు సమక్షంలో
# మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు



ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఎంఈడీసీ) ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తయారైన ఉత్పత్తులకు ప్రపంచ విపణిలో మార్కెటింగ్, బ్రాండింగ్ కల్పించి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన “ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026”లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “గ్రామీణ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయడమే మా ప్రభుత్వ నినాదం. ‘విలేజ్ టు గ్లోబల్ మార్కెట్’ అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మెటా, అమెజాన్ వంటి సంస్థలతో కుదిరిన ఒప్పందాలు ఈ లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తాయి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తాం” అని తెలిపారు. జెన్-జీ, జెన్-ఆల్ఫా తరం యువత కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని ఆయన ఉద్ఘాటించారు.

**కొత్త కార్యక్రమాలు, పార్కులకు శ్రీకారం**

ఈ సమ్మిట్‌లో భాగంగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చే పలు కీలక కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. రూ.200 కోట్ల వ్యయంతో “ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్”ను, రూ.300 కోట్లతో “ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్స్ ఎంట్రప్రెన్యూర్ ప్రోగ్రామ్” (ఆరాజవీజూ)ను ప్రారంభించారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. “ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఇప్పటికే 100 పార్కుల పనులు మొదలయ్యాయి. ఇవాళ మరో 38 పార్కులకు శంకుస్థాపన చేశాం. జూలై నాటికి మిగిలిన వాటిని కూడా పూర్తి చేసి, అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు” అని చంద్రబాబు అన్నారు. ‘సైనింగ్-గ్రౌండింగ్-ఓపెనింగ్’ తమ ప్రభుత్వ విధానమని, ఒప్పందాలు చేసుకోవడమే కాదు, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసి, పరిశ్రమలను ప్రారంభించే వరకు నిరంతరాయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

**ఎంఎస్ఎంఈలకు అండగా ప్రభుత్వం**

వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని, ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. “భారీ పరిశ్రమలు దేశానికి ప్రతిష్ఠ తెస్తే, ఎంఎస్ఎంఈలు లక్షలాది మందికి జీవనోపాధినిస్తాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.558 కోట్ల ప్రోత్సాహకాలను ఇప్పటికే అందించాం. ఏపీఐఐసీలో పరిశ్రమలు స్థాపించే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం” అని ప్రకటించారు.

**100 యూనికార్న్ కంపెనీలే లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. “ఏపీ నుంచి 100 యూనికార్న్ కంపెనీలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. ప్రధాని మోదీ ఇచ్చిన ‘చిప్ టు షిప్’ నినాదాన్ని నిజం చేసేలా తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాం. విశాఖ, అమరావతి, తిరుపతిలను ఆర్థిక జోన్లుగా అభివృద్ధి చేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నాం,” అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డీప్ టెక్ స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు సిడ్బీ (రా×ణదీ×)తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అంతకుముందు, విజయవాడలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికను సీఎం ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు రూపొందించిన ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాగితాలపై ప్రణాళికలు కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు కనిపించాలిత



అమరావతి: రాజమండ్రి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన 2027 గోదావరి పుష్కరాల సన్నద్ధత సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకకు ఇప్పటివరకు సరైన సన్నద్ధత కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.8,600 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన పనులకు ఇప్పటికీ డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కాగితాలపై ప్రణాళికలు కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు కనిపించాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో సీఎం చంద్రబాబుకు వివరించాలని అధికారులను ఆదేశించారు. సరైన ప్రణాళిక లేకుండా ఒకే ఏడాదిలో 7 వేల పనులు హడావుడిగా చేస్తే నాణ్యత దెబ్బతింటుందని పవన్ హెచ్చరించారు. “పాడైపోయిన సిమెంట్‌తో పనులు చేసి ప్రమాదాలు జరిగితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది, స్పష్టమైన డేటా లేకుండా అడిగితే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వదు” అని స్పష్టం చేశారు. గత పుష్కరాల తొక్కిసలాట ఘటనలు పునరావృతం కాకుండా, ఆరు జిల్లాల్లోని 274 పంచాయతీల వరకు ఏర్పాట్లు విస్తరించాలని, గోదావరి కాలుష్య నివారణకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ అంశాన్ని త్వరలోనే కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పుష్కరాల నిధుల సమీకరణలో పవన్ కల్యాణ్ ఆశాకిరణంలా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి: జగన్



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగులను మోసం చేసిన దగా డీఎస్సీనా అని వైసీపీ అధినేత జగన్ నిలదీశారు. తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, కావాలనే ఆలస్యం చేస్తూ కొత్త నోటిఫికేషన్‌తో పబ్లిసిటీ చేసుకున్నారని విమర్శించారు. తీరా చూస్తే పేపర్లు లీక్ చేసి, డేటా డిలీట్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ అభ్యర్థులకు పెద్ద ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఈ లీకులపై సీబీఐ చేత విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఒక ఎస్ సీఈఆర్టీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆ వివరాలను డేటాబేస్ నుంచి ఎందుకు డిలీట్ చేశారో, మెరిట్ లిస్టులను ఎందుకు దాచారో, టాపర్ వివరాలను ఎందుకు తొలగించారో స్పష్టం చేయాలన్నారు. కేవలం సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మెసేజ్‌లు పంపి, కలెక్టర్ ఆఫీసుల్లో సెలక్షన్ లిస్టులు పెట్టకపోవడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు. డీఎస్సీలో ‘స్పోర్ట్స్ కోటా’ పోస్టులను ఒక్కొక్కటి రూ.15 లక్షలకు అధికార పార్టీ నాయకుడే ఇంటికి పిలిచి బేరసారాలు సాగించారని ఆరోపించారు. క్రీడా మైదానంలో అడుగుపెట్టని వారికి కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి ఉద్యోగాలు అమ్ముకున్నారని, ఇది రిక్రూట్‌మెంటా లేక వేలం పాటా అని ధ్వజమెత్తారు. టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారే డీఎస్సీ పరీక్షకూ కన్వీనర్‌గా ఉన్నప్పటికీ... ఉన్నపళంగా ఆయన్ను తొలగించి జాయింట్ డైరెక్టర్‌ను కన్వీనర్‌గా ఎందుకు మార్చాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ మెగా అవినీతిపై చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే లోకేష్‌ను పదవి నుంచి తప్పించి, సీబీఐ దర్యాప్తు కోరి ప్రతిభ గల అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీవాణి, బ్రేక్ టికెట్ల అమ్మకాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు

తన ఇంటి ముట్టడికి యత్నించడం దురదృష్టకరమని ధ్వజమెత్తారు. అయితే ఇలాంటి బెదిరింపులు, దాడి ప్రయత్నాలకు తాను భయపడే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు. తిరుపతిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, టీటీడీలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి అంశాలను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్రలు జరుగుతున్నాయని ఆక్షేపించారు. నిజమైన జగద్గురువులు, పీఠాధిపతుల పట్ల తనకు గౌరవం ఉందని, కానీ రాజకీయ ప్రయోజనాల కోసం కాషాయం ధరించి వస్తున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వ్యాఖ్యానించారు.సనాతన ధర్మం గురించి మాట్లాడే జగత్ గురువుల పేరుతో కొందరు టిడిపి కార్యకర్తలు పసుపు వస్త్రాలు విసర్జించి కాషాయం ధరించి నా ఇంటిని ముట్టడించేందుకు వచ్చారు. సన్యాసుల ముసుగులో సన్నాసులు, నెత్తిన రూపాయి పెడితే ఐదు పైసలకు కూడా అమ్ముడుపోని నాయకులు నాపై ఆరోపణలు చేస్తున్నారు. టిడిపి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ అట్లూరి నారాయణరావు సన్యాసుల ముసుగులో నా ఇంటి ముట్టడికి యత్నించాడు. శ్రీవాణి దర్శనానికి సంబంధించి 20 టికెట్లను బ్లాక్‌లో అమ్ముకునే వ్యక్తి నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదం. పేరుకు కాషాయం.. వెనుక అంతా కసాయితనమే.శ్రీవాణి టికెట్లు, బ్రేక్ దర్శన టికెట్లను అమ్ముతున్నారు. ఏఐ టెక్నాలజీ పేరుతో తిరుమల కొండపై అవినీతి మయం చేశారు. టీవీ 5 సిబ్బందితో అరాచకాలు సృష్టిస్తున్నారు. బీఆర్ నాయుడి లాగా తాను చీరలు, టికెట్లు అమ్ముకుని పైకి వచ్చిన వాడిని కాదు. 500 చదరపు అడుగుల స్థలాన్ని టీవీ5 కార్యాలయం పేరుతో ఆక్రమించారు. జీహెచ్ఎంసీ పార్కు స్థలాన్ని కూడా ఆక్రమించారు. టీటీడీలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించడమే నా పని. టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు తొత్తులు కొందరు నా ఇంటిని ముట్టడించేందుకు విఫలయత్నం చేశారు. కాషాయం ముసుగులో సన్యాసులను నాపైకి పంపిస్తున్నారు. ఆయనపై నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తిరుమల కొండను అపవిత్రం చేస్తున్నారు. కొండపై నాన్‌వెజ్ బిర్యానీ, మద్యం బాటిళ్లు దొరికాయి. వైకుంఠ ఏకాదశి సమయంలో ఆరుగురు భక్తులు చనిపోయారు. మూడు వేల కోట్ల విలువైన స్థలాన్ని ఒబెరాయ్ హోటల్‌కు ఇస్తే ఎందుకు స్వామీజీలు మాట్లాడలేదు?. ఈ దొంగ స్వామీజీలు కాదు, నిజమైన జగద్గురువులు చెప్పేది నేను వింటాను. జగద్గురు కంచి స్వామీజీ, కుర్తాళం పీఠాధిపతి, అహోబిలం పీఠాధిపతులు చెబితే వారి మాటకు గౌరవిస్తాను.వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో టీటీడీ ప్రతిష్ఠను పెంచాం. మేము చేసిన మంచిని మంట కలపడానికి జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకుంటున్నాం. సన్యాసులు కాదు, నిజమైన స్వామీజీలు, జగద్గురువులే మాకు సర్టిఫికెట్ ఇవ్వాలి” అని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు.

## ఏఐ టూల్ తో లింక్ లో హస్త కళల సమాచారం

చరిత్రకు ఆనవాలుగా నిలిచే హస్త కళలకు, హస్త కళాకారులకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. హస్త కళాకారులకు గౌరవప్రదమైన జీవనం అందిస్తూనే, హస్త కళారూపాలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. ఇందుకు సాంకేతికతను సాధనంగా వినియోగిస్తోంది. లేపాక్షి షో రూమ్ ల నిర్వహణతో పాటు కళాకారుల గుర్తింపు, సృజనాత్మకతతో వారు రూపొందించే కళా రూపాలను సామాన్య ప్రజలకు సైతం సకాలంలో అందించేలా ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను రూపొందించింది. ఆయా కళారూపాల విశిష్టత, సాంస్కృతి సంప్రదాయలను తెలిపేలా ఏఐ టూల్ ను వినియోగిస్తూ మరో ప్రత్యేక యాప్ ను తీసుకొచ్చింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మారుతున్న వినియోగదారుల అభిరుచులకు ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో హస్త కళలకు ప్రాచుర్యం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాచీన భారతీయ సాంస్కృతి, సంప్రదాయాలను హస్త కళారూపాల్లో ప్రస్తుత తరానికి హస్త కళాకారులు అందిస్తూ వస్తున్నారు. సరైన ప్రాచుర్యం, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో హస్త కళాకారుల జీవనం భారంగా గడుస్తోంది. లేపాక్షి షో రూమ్ ల నిర్వహణతో ప్రభుత్వాలు హస్త కళలకు ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. అవి పూర్తిస్థాయిలో హస్త కళాకారులకు భరోసా కల్పించలేక పోతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అటు కళలను ప్రోత్సాహిస్తూనే, ఇటు హస్త కళాకారులకు మెరుగైన జీవనం అందించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఒకవైపు నేటితరం అభిరుచులను దృష్టిలో పెట్టుకుని ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తూ, లేపాక్షి షో రూమ్ లకు నూతన హంగులు కల్పిస్తోంది. మరో వైపు హస్త కళాకారులకు నూతన ఆవిష్కరణలు చేసేలా శిక్షణ అందజేస్తోంది. అదే సమయంలో హస్త కళాకారులు రూపొందించిన కళారూపాలను వినియోగదారుల చెంతకు చేర్చేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందుకు తరంగా అనే రియల్ టైమ్ వ్యవస్థను,ఏఐ టూల్ తో కళాక్షి అనే యాప్ ను రూపొందించింది. ఈ రెండింటినీ త్వరలోనే ప్రారంభించి, హస్త కళల అమ్మకాలు పెంచేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) ఆధ్వర్యంలో 19 లేపాక్షి షో రూమ్ లున్నాయి. వాటిలో ఢిల్లీ, కోల్ కత్తా, హైదరాబాద్ మినహా మిగిలిన 16 షో రూమ్ లూ ఏపీలోనే ఉన్నాయి. ప్రస్తుతం ఆయా షో రూమ్ ల నిర్వహణలో జిల్లా స్థాయి అధికారుల నేతృత్వంలో సాగుతోంది.

## ఒక బిడ్డ తన తల్లి కోసం వెతికినట్లే, ఓటర్లు చివరికి మళ్లీ డీఎంకే కోసం వెతుకుతారు’

విజయ్ ప్రభుత్వం కేవలం డీఎంకే దయతోనే నడుస్తోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాన్ని స్టాలిన్ ఒక రాజకీయ పవనంగా కాకుండా ‘సినిమా సునామీ’గా అభివర్ణించారు. ఓటర్లు రాజకీయ విశ్వాసంతో కాకుండా, ఒక ప్రముఖ సినీ నటుడిపై ఉన్న ఉత్సాహంతోనే విజయ్‌కు మద్దతు ఇచ్చారని ఆయన వాదించారు. డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ఆదివారం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ..’తమ అభిమాన నటుడు విజయ్ ఒక పార్టీని ప్రారంభించాడనే ఉత్సాహంతో ప్రజలు ఓటు వేశారు. కొద్ది రోజుల్లోనే ఈ ఆటబొమ్మపై వారికి ఆసక్తి పోతుంది. ఒక బిడ్డ తన తల్లి కోసం వెతికినట్లే, ఓటర్లు చివరికి మళ్లీ డీఎంకే కోసం వెతుకుతారు’ అని జోస్యం చెప్పారు.అలాగే, టీవీకే నేతృత్వంలోని ప్రభుత్వానికి స్థిరత్వం లేదు. విజయ్ పార్టీ సొంతంగా 118 సీట్ల మెజారిటీ మార్కును దాటడంలో విఫలమైంది. వారు కనీసం మెజారిటీ కూడా సాధించలేకపోయారు. తమిళనాడు ప్రభుత్వం మా దయ వల్లే మనుగడ సాగిస్తోంది. ఏ క్షణంలోనైనా, ఏ రోజైనా అది కూలిపోవచ్చు. ఏం జరుగుతుందో వేచి చూద్దాం. కచ్చితంగా ఈ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగదు’ అంటూ బాంబు పేల్చారు. తమిళనాడు మాజీ సీఎం, డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వం ఐదేళ్లపాటు పదవీకాలం పూర్తిచేయలేదని, అది డీఎంకే దయాదాక్షిణ్యాలపై నడుస్తోందని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాన్ని ఓ రాజకీయ ప్రభంజనంలా కాకుండా సినిమా సునామీలా అభివర్ణించారు. ఓటర్లు రాజకీయ విశ్వాసంతో కాకుండా ఓ ప్రముఖ నటుడిపై ఉన్న ఉత్సాహంతోనే విజయ్ కి మద్దతు తెలిపారని అన్నారు. తమ అభిమాన నటుడు పార్టీ పెట్టాడనే ఉత్సాహంతో మాత్రమే ఓట్లు వేశారన్నారు. కొద్దిరోజుల్లోనే ఆ ఆటవస్తువుపై ఆసక్తిపోతుందని చెప్పారు.ఒక బిడ్డ తన తల్లి కోసం వెతికినట్టు, ఓటర్లు మళ్లీ డీఎంకే కోసం వెతుకుతారని చెప్పారు. టీవీకే 118 సీట్ల మెజారిటీ మార్కును దాటడంలో విఫలమైందని పేర్కొన్నారు. టీవీకే కనీసం మెజారిటీ కూడా సాధించలేకపోయిందని, ఈ రోజు ప్రభుత్వం డీఎంకే దయవల్లే మనుగడ సాధిస్తోందంటూ షాకింగ్ కామెంట్లు చేశారు. ఏ క్షణమైనా ఆ ప్రభుత్వం కూలిపోవచ్చు అంటూ వ్యాఖ్యానించారు. డీఎంకేను చీల్చేందుకు ప్రయత్నాలు జరిగాయని, కానీ అవి విఫలం అయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి అస్థిరంగా ఉందని పేర్కొన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ, వీసీకే పార్టీ, ఐయూఎంఎల్ మొదట టీవీకేకు బయట నుండి మాత్రమే సపోర్ట్ చేశాయని కానీ తరవాత క్యాబినెట్ లో చేరాయని అన్నారు.సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి అమానుష ఘటన జరగడం దారుణమని పేర్కొన్నారు.బాలికను దారుణంగా హింసించడంతో ఆమె గట్టిగా అరిచిందని, ఈ విషయం ఎవరితోనైనా చెబితే చంపేస్తామని బెదిరించినట్లు పోలీసుల ఫిర్యాదులోనే స్పష్టంగా ఉంది. .. తన సొంత నియోజకవర్గంలో ఓ మైనర్ బాలికకు అన్యాయం జరిగితే పరామర్శించేందుకు మాత్రం సమయం దొరకలేదా? సింగపూర్ వెళ్లి ఆమె ఏమి నేర్చుకుని వచ్చారు?. వెన్నుపోటు పార్టీ ప్రభుత్వ హయాంలో మహిళలకు ఎక్కడా రక్షణ లేదు. ఇంట్లో ఉన్నా భద్రత లేదు.. స్కూల్‌కు వెళ్లినా భద్రత లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలపై దారుణాలు పెరుగుతున్నా ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం లేదు.

## నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న టిప్పర్లపై చర్యలు తీసుకోవాలని సైదాపురం అధికారులకు జనసేన వినతి



**సైదాపురం - విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ , మే 25 :** నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక టన్నేజీతో తిరుగుతూ రోడ్ల దుస్థితికి కారణమవుతున్న టిప్పర్లు, వ్యాగన్లు, మైనింగ్ లారీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్, ఊస ప్రసన్నల ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐలకు వినతి పత్రం అందజేస్తూ.. తెల్లరాయి లోడ్‌తో వచ్చే వాహనాలకు ఖచ్చితంగా పట్టా (తార్పాలిన్) కట్టేలా చూడాలని కోరారు. వీటితో పాటు కట్టుబడిపల్లి, రాగన రామాపురంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, కలిచేడు గ్రామంలోని 1100 ఎకరాలకు సంబంధించి 500 మంది రైతులకు పట్టా పాసుపుస్తకాలు అందించడంతో పాటు ఒన్ బి, అడంగళ్‌లను పునరుద్ధరించాలని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ పి. దుర్గాప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, త్వరలోనే జనసేన అధిష్టానం జిల్లా, మండల కమిటీలను ప్రకటించనునందున శ్రేణులన్నీ సిద్ధంగా ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ షరీఫ్, కడివేటి పెరుమాళ్ స్వామి, కడివేటి శ్రీధర్, సింగంశెట్టి శివ, నల్లమంగళ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ సంక్షోభం వేళ..
# 'క్వాడ్' వేదికగా భారత్, అమెరికా సరికొత్త అడుగులు..!



పశ్చిమ ఆసియాలో తీవ్రమవుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇరాన్ సంక్షోభం కారణంగా ప్రపంచ ఇంధన సరఫరా మార్గాలకు ఏర్పడిన అంతరాయం నేపథ్యంలో.. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో న్యూఢిల్లీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యూహాత్మక సమావేశాన్ని నిర్వహించారు. ఇరు దేశాల మధ్య ఇంధన భద్రత, రక్షణ సహకారం, ద్వైపాక్షిక వాణిజ్యం వంటి కీలక అంశాలపై ఈ సందర్భంగా లోతైన చర్చలు జరిగాయి.పశ్చిమ ఆసియాలో తీవ్రమవుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇరాన్ సంక్షోభం కారణంగా ప్రపంచ ఇంధన సరఫరా మార్గాలకు ఏర్పడిన అంతరాయం నేపథ్యంలో.. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో న్యూఢిల్లీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యూహాత్మక సమావేశాన్ని నిర్వహించారు. ఇరు దేశాల మధ్య ఇంధన భద్రత, రక్షణ సహకారం, ద్వైపాక్షిక వాణిజ్యం వంటి కీలక అంశాలపై ఈ సందర్భంగా లోతైన చర్చలు జరిగాయి. ఈ అంతర్జాతీయ సంక్షోభ సమయంలో భారతదేశానికి నిరంతరాయంగా చమురు, గ్యాస్ సరఫరా అందిస్తామని అమెరికా గట్టి హామీ ఇచ్చింది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి, ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ప్రపంచంలోనే అత్యంత కీలకమైన సముద్ర మార్గాలలో ఒకటైన హోర్ముజ్ జలసంధి గుండా రాకపోకలు దాదాపుగా నిలిచిపోయాయి. భారతదేశం తన ఇంధన అవసరాలలో సుమారు 90 శాతం చమురును ఈ మార్గం ద్వారానే దిగుమతి చేసుకుంటుంది. ఈ సరఫరా సంక్షోభం భారతీయ సామాన్య పౌరులపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. దేశంలో కేవలం గత 10 రోజుల్లోనే చమురు ధరలు మూడు రెట్లు పెరిగాయి. అంతేకాకుండా, భారత కరెన్సీ అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 96.96 వద్ద సర్వకాలీన కనిష్ట స్థాయికి పడిపోయింది. ఈ ఆర్థిక అనిశ్చితి వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ నుండి బిలియన్ల డాలర్లను ఉపసంహరించుకున్నారు.ఈ క్లిష్ట తరుణంలో భారతదేశాన్ని సందర్శించిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో.. ప్రపంచ ఇంధన మార్కెట్‌ను ఇరాన్ బందీగా ఉంచడానికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని ప్రధాని మోదీకి స్పష్టం చేశారు. భారతదేశ ఇంధన అవసరాలను తీర్చడానికి ఎంత పరిమాణంలోనైనా ఇంధనాన్ని సరఫరా చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని ఆయన ప్రతిపాదించారు.భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని ధృవీకరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశం తన సరఫరా మార్గాలను వైవిధ్యపరుస్తూ.. అమెరికా నుండి చమురు, గ్యాస్ కొనుగోళ్లను గణనీయంగా పెంచుతోందని ఆయన పేర్కొన్నారు. షిప్పింగ్ డేటా ప్రకారం, మే నెలలో భారతదేశం అమెరికా నుండి రికార్డు స్థాయిలో ద్రవీకృత సహజ వాయువు (ఎల్‌ఎన్‌జీ), ఎల్‌పీజీలను దిగుమతి చేసుకుంటోంది. గల్ఫ్ దేశాలు, రష్యాలపై భారతదేశ ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక పరస్పర ఆధారపడటాన్ని మరింత బలోపేతం చేయాలని అమెరికా వ్యూహాత్మకంగా లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఉన్నత స్థాయి సమావేశం కేవలం ఇంధన సరఫరాకు మాత్రమే పరిమితం కాలేదు. కొంతకాలంగా ఇరు దేశాల మధ్య సంబంధాలను పట్టిపీడిస్తున్న విభేదాలను, వైరాన్ని పరిష్కరించే ప్రయత్నం కూడా ఇందులో దాగి ఉంది. గత సంవత్సరం, భారత్–పాకిస్తాన్ ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కొన్ని వ్యాఖ్యలు, అలాగే ఉక్రెయిన్ యుద్ధ సమయంలో రష్యా నుండి చమురు కొనుగోలు చేసినందుకు గాను భారతీయ వస్తువులపై అమెరికా విధించిన అదనపు 25% సుంకం వంటి చర్యలు ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీశాయి.అయితే, మారుతున్న అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ప్రపంచ చమురు మార్కెట్ స్థిరత్వం దృష్ట్యా అమెరికా ఇప్పుడు భారత్ పట్ల తన కఠిన వైఖరిని సడలించింది. ఆంక్షల ఒత్తిడి కంటే ప్రపంచ సరఫరా గొలుసు స్థిరత్వానికే వాషింగ్టన్ మొగ్గు చూపింది. ఇక, భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న క్వాడ్ (ఈ్‌ఖాణ) దేశాల సమావేశంలో మార్కో రూబియో పాల్గొంటున్నారు. అమెరికా, భారతదేశం, జపాన్, ఆస్ట్రేలియా దేశాల ఉన్నతాధికారులు ఇండో–పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, రక్షణ సహకారం, మరియు కీలక సాంకేతిక పరిజ్ఞానాల పంచుకోవడంపై ఉమ్మడి వ్యూహరచన చేయనున్నారు.భారతదేశానికి ఈ క్వాడ్ వేదిక అమెరికా మద్దతు బలహీనపడుతున్న తన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి, సంక్షోభం నుండి ఉపశమనం పొందడానికి ఒక మార్గం కాగా.. అమెరికాకు మాత్రం ఈ ఆసియా అగ్రరాజ్యం భారత్ భౌగోళిక వ్యూహాత్మకంగా తమతో పూర్తిగా ఏకీభవించేలా చూసుకోవడానికి ఇదొక గొప్ప అవకాశంగా మారింది.

## ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారించాలి...

ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్...

పోలీస్"ప్రజా సమస్యల పరిష్కార వేదిక"మీకోసం కార్యక్రమంకు 66 ఫిర్యాదులు.







**ఒంగోలు మే 25 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ప్రకాశం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "మీకోసం" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫిర్యాదు దారుల అర్జీలను జిల్లా ఎస్పీ మరియు పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు.ఫిర్యాదులను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు.నడవలేని వారి వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ మరియు ఫోన్ ద్వారా జిల్లా ఎస్పీ తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే విచారణ చేపట్టి, చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు సత్వరం న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్కువ భూ వివాదాలు, కుటుంబ కలహాలు, భర్త,అత్తారింటి వేధింపులు, చీటింగ్,జాబ్ ఫ్రాడ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య, సంతమాగులూరు సీఐ శేషగిరి రావు,కొండేపి సీఐ రమణయ్య, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్పై జనార్దన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత సేవా ఫౌండేషన్ కరపత్రంలను ఆవిష్కరించి గ్రౌండ్ పరిశీలన చేసిన దళిత సేవా ఫౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు...



**చీమకుర్తి మండలం మే 25 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** మే 29న ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం మర్రి చెట్ల పాలెం గ్రామం కిలారి టీ స్టాల్ గ్రౌండ్ నందు జరుగనున్న దళిత సేవా ఫౌండేషన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం కి సంబంధించిన కరపత్రం ను ఆవిష్కరించి, గ్రౌండ్ పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం యలమందబాబు పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా 56 మండలాల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా కమిటీ టీమ్, జిల్లా అధ్యక్షులు జిల్లా ట్రెజరర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా డైరెక్టర్ జిల్లా కార్యదర్శులు, కోఆర్డినేటర్సు నియోజకవర్గ కన్వీనర్స్, ప్రమాణ స్వీకారం చేసేదరు. కావున కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, సోషల్ సర్వీస్ నాయకులు, స్వచ్ఛంద సేవ సంస్థల వారు, అందరు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా అధికారులు పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా దళిత సేవా ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ కాశింషా,ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి ఇంకొల్లు అనిల్,ట్రెజరర్ బచ్చల కూరపాటి ప్రకాష్,దళిత సేవా ఫౌండేషన్ డైరెక్టర్ బండారు భార్గవ్, కో-ఆర్డినేటర్ బొల్లు సుధాకర్, సోషల్ మీడియా కో కన్వీనర్ దాసరి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జనరాజుపల్లి ప్రవీణ్, దళిత సేవా ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి తాళ్లూరి రత్నం,చీమకుర్తి మండలం అధ్యక్షులు జనరాజు పల్లి రవిబాబు, దళిత సేవ ఫౌండేషన్ పొదిలి మండలం అధ్యక్షులు జాన్రాజుపల్లి సురేష్, గుత్తి రాజు,సభ్యులు పతకమూరి ప్రసాద్,ధర్నాసి కొండలు, జనరాజు పల్లి కాంతారావు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి రవీంద్రనాయుడు మరియు వారి కుమారుడు మాలేపాటి నరేష్ సాయంత్రం సిరిపురం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం



కావలి రూరల్ మండలం, సిరిపురం గ్రామానికి చెందిన జక్కంపూడి చిన్న కోటపనాయుడు స్వర్గస్తులయ్యారు. సమాచారం తెలుసుకున్న దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి రవీంద్రనాయుడు మరియు వారి కుమారుడు మాలేపాటి నరేష్ సాయంత్రం సిరిపురం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జక్కంపూడి చిన్న కోటపనాయుడు మంచితనాన్ని కొనియాడుతూ ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఏ.పి. ఈ. జె.యు. ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా నూతన కమిటీ ఎన్నిక అభినందించిన....

రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి...











**ఒంగోలు మే 25 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో : :** ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్, ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గాన్ని,ప్రకటించడమైనది.ఈ కార్యవర్గము రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి తెలియజేయడమైనది.ప్రకశం జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు ఏ. సుబ్బారావు ఉపాధ్యక్షులు టీ. శైలజ ప్రధాన కార్యదర్శి జి మల్లికార్జున్ రెడ్డి, కార్యదర్శి ఇర్ల శ్రీనివాసరావు, కోశాధికారి బి. సంజీవరావు. కార్యవర్గ సభ్యులు..1.మేకపాటి మాల్యాద్రి మన తెలుగు తల్లి ఎడిటర్.2.పఠాన్ అనీఫ్ ఖాన్ పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్.3.బైరవనేని శ్రీనివాసరావు, అక్షర ప్రకాశం ఎడిటర్.4.బచ్చు కోటేశ్వరరావు, శ్రీకృష్ణ రథం ఎడిటర్.5.జజ్జరా ఏడుకొండలు, అక్షర శకం ఎడిటర్.6 . తిరుమల శెట్టి శ్రీనివాసరావు, సూర్య జ్యోతి సబ్ ఎడిటర్.7 . షేక్ కాలేశావలి, శ్రీకర న్యూస్ ఎడిటర్.8.గోరంట్ల వెంకటరావు,ప్రకాశం జ్యోతి ఎడిటర్.9. షేక్ హోమియోను భాష, ఉషా కిరణాలు ఎడిటర్.10 . ఎంఎస్ శాస్త్రి అక్షర భారతి ఎడిటర్.11.అంగలకుర్తి ప్రసాద్,కలల దండోరా ఎడిటర్.12.జోగి శ్రీనివాసరావు,వాణి న్యూస్ ఎడిటర్.13. ఎం.వి శ్రీనివాసరావు,సదా మీకోసం స్టాఫ్ రిపోర్టర్.14 . సుదుదల ప్రతాపరెడ్డి,ప్రకాశం న్యూస్ లైన్ ఎడిటర్.15 . కోరుకొండ సుబ్బారావు,ఏపీ 27. న్యూస్ ఎడిటర్.16.కంచర్ల శివ,ఖా 9 స్టాఫ్ రిపోర్టర్.17.పల్లపు శేషు కుమార్,మై కేబుల్ స్టాఫ్ రిపోర్టర్.18. ఈదర రాఘవరావు,ఖాచీ ఛానల్ ఎడిటర్.19.మద్దిరాల సాంబశివరావు, ఖ న్యూస్ రిపోర్టర్.20 . శ్రీనివాస చారి,మై న్యూస్ రిపోర్టర్.మేకపాటి మాల్యాద్రి, ఏపీఈజెయు రాష్ట్ర అధ్యక్షులు.

## ఒంగోలు లో ఘనంగా చుండూరి రవిబాబు జన్మదిన వేడుకలు...




**ఒంగోలు మే 25 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ప్రకాశం జిల్లా ఒంగోలు లోని వైఎస్ఆర్సిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నాపై ఉన్న ప్రేమ అభిమానాలు వెలకట్టలేనివని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1 నుంచి జులై 12 వరకు సుప్రీంకోర్టుకు వేసవి సెలవులు.



సెలవుల్లో రోజుకు 4 బెంచ్‌లు పనిచేస్తాయంటూ నోటిఫికేషన్ విడుదల చేసిన సుప్రీంకోర్టు.ఊసెలవుల్లో అత్యవసర కేసులను విచారించనున్న 4 బెంచ్‌లు. కోర్టు పాక్షికంగా పనిచేసే రోజుల్లో బెంచ్‌ల షెడ్యూల్ విడుదల చేసిన సుప్రీంకోర్టు రిజిస్ట్రీ...

## థైరాయిడ్ వ్యాధులపై నిర్లక్ష్యం ప్రమాదకరం ,

**సకాలంలో పరీక్షలు, సరైన చికిత్సతో పూర్తి నియంత్రణ సాధ్యం ఊడా. విజయ్ కుమార్**




ప్రస్తుతం మహిళల్లోనే కాకుండా పురుషుల్లో కూడా థైరాయిడ్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని, చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులనుసంప్రదించాలని మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ ఫిజిషియన్ ఊ డైయాబెటాలాజిస్ట్ )మెడికవర్ వైద్యులు డాక్టర్ పి విజయ్ కుమార్ సూచించారు. జీవనశైలి మార్పులు, ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, వారసత్వ కారణాలు, ఐయోడిన్ లోపం వంటి అంశాలు థైరాయిడ్ సమస్యలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని వారు తెలిపారు. వైద్యుల వివరాల ప్రకారం థైరాయిడ్ గ్రంధి శరీరంలో మెటబాలిజం, హార్మోన్ల సమతుల్యత, గుండె వేగం, శరీర ఉష్ణోగ్రత, బరువు నియంత్రణ వంటి అనేక కీలక పనులను నిర్వహిస్తుంది. ఈ గ్రంథిలో మార్పులు వస్తే హైపోథైరాయిడిజం లేదా హైపర్ థైరాయిడిజం వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు.హైపోథైరాయిడిజం లక్షణాలు: తీవ్ర అలసట, బరువు పెరగడం, మలబద్ధకం, జుట్టు రాలడం, చర్మం పొడిబారడం, మెడ వద్ద వాపు, మానసిక నిరుత్సాహం, మహిళల్లో మాసిక సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తాయని వారు తెలిపారు.కొంతమందిలో గుండె వేగం తగ్గడం, శరీరంలో నీరు నిల్వ కావడం వంటి సమస్యలు కూడా ఉంటాయని వారు పేర్కొన్నారు.హైపర్ థైరాయిడిజం లక్షణాలు: అధిక చెమటలు, ఆకలి ఎక్కువగా ఉండటం, బరువు తగ్గడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు వణకడం, నిద్రలేమి, ఆందోళన వంటి లక్షణాలు కనిపిస్తాయని వారు వివరించారు.థైరాయిడ్ సమస్యలను నిర్ధారించేందుకు ఎ3, ఎ4, ఖాఎ పరీక్షలతో పాటు ఖాూ యాంటీబాడీ టెస్ట్, థైరాయిడ్ స్కానింగ్, అల్ట్రాసౌండ్ వంటి పరీక్షలు అవసరమవుతాయని వైద్యులు తెలిపారు. మెడలో గడ్డలు కనిపించినప్పుడు ఖీహీూజ పరీక్ష ద్వారా అవి సాధారణ గడ్డలా లేదా క్యాన్సర్‌కు సంబంధించినవా అన్నది నిర్ధారించవచ్చన్నారు. ఇటీవల మెడికవర్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన ఓ మహిళకు థైరాయిడ్ గ్రంథిలో గడ్డలు గుర్తించగా, వైద్యులు ఆధునిక పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారని తెలిపారు. ప్రారంభ దశలో గుర్తించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందన్నారు.థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు క్రమం తప్పకుండా వాడాలని, ఐయోడిన్ ఉన్న ఆహారం తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలని, తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన సమయంలో గుర్తిస్తే థైరాయిడ్ సమస్యలను పూర్తిగా నియంత్రించవచ్చని వారు పేర్కొన్నారు.

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,